www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



మొంథా తుఫాను ఎఫెక్ట్.. 334 లోకేషన్స్‌లో 230 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయి..

5 లో..

యాదాద్రి భువనగిరి | శుక్రవారం 31, అక్టోబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 163 | పేజీలు: 08 | వెల: 5/

# నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

- అజారుద్దీన్ కోసం ప్రత్యేకం
- రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు



**హైదరాబాద్తె,(వార్తవేదిక సూర్య):** తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే.



# ధాన్యాన్ని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు

- ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ
- ప్రతి ఐకేపీ సెంటర్ నుంచి ఏరోజుకారోజు సాయంత్రం రిపోర్టు
- ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా ఇంచార్జ్ మంత్రులు సమీక్షించాలి
- వరంగల్‌లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలు
- కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు.

తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి,

మిగతా 2లో..

# తుపాను నష్టం రూ.5,265 కోట్లు

- వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు
- ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
- ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించాం
- సకాలంలో విద్యుత్ పునరుద్ధరించాం
- అధికారులు సమన్వయంతో పనిచేయడంతో తప్పిన ముప్ప
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు




**అమరావతి,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** 'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల

మిగతా 2లో..

## ఎస్డీఆర్ఎఫ్, టిఆర్ నిధులు వాడుకోండి

- నిధుల సమస్య లేదు
- అప్రమత్తతతో ప్రమాదాన్ని నివారించగలిగాము
- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్:** తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు ఎస్డీఆర్ఎఫ్, టిఆర్ నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో ర్యాటిపై చేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

- మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి
- అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే
- ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు

**హైదరాబాద్,అక్టోబర్30(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ



చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్

మిగతా 2లో..



# గోవుల అక్రమ రవాణా మాఫియాకు మజ్లిస్ అండ

- మజ్లిస్ తెలంగాణకు, దేశానికి పట్టిన చీడపురుగు
- పశువులను మత్తు ఇంజక్షన్లు ఇచ్చి వాహనాల్లో ఎత్తుకెళ్లే ముఠాలు
- గోరక్షకుల పైనే కేసులు బనాయిస్తున్నారు
- పోలీసులు చేయాల్సిన రక్షణ బాధ్యత గోరక్షకులు నిర్వర్తిస్తున్నారు
- బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఇల్లీగల్ కార్మికులు పనిచేస్తూ గోవుల అక్రమ రవాణాలో కీలక పాత్ర
- ఇబ్రహీం ఖురేషీ అనేక నేరాల్లో రాటుదేలిన వ్యక్తి
- ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో ఇబ్రహీం ఖురేషీకి సన్నిహిత సంబంధాలు
- తెలంగాణలోని అనేక అటవీ ప్రాంతాల్లో అక్రమ స్లాటర్ హౌసులు
- కోడ్ అమల్లో ఉన్నప్పుడు మంత్రి పదవిని ఇవ్వడం చట్ట విరుద్ధం
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదు?
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** ఘట్‌కేసర్‌లో గోరక్షక్ సేవకుడు ప్రశాంత్ కుమార్ (సోనూసింగ్)పై మజ్లిస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఖురేషీ తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన సంచలనం రేపింది. ఈ ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండించింది. మేము స్వయంగా హాస్పిటల్‌లో ప్రశాంత్‌కు సకాలంలో వైద్యం అందేలా డాక్టర్లతో మాట్లాడి చర్యలు తీసుకున్నాం. రాచకొండ కమిషనర్ ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి, మరొకరు పరారీలో ఉన్నారని తెలిపారు. కీసర మండలం రాంపల్లికి చెందిన ప్రశాంత్ (సోనుసింగ్) అనేక సంవత్సరాలుగా గోరక్షణ కోసం పనిచేస్తున్న

మిగతా 2లో..

## అజారుద్దీన్‌పై ఎందుకీ అక్కసు..?


- బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్
- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జూదన్న భట్టి
- బిజెపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్

**హైదరాబాద్తె,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని



పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా

మిగతా 2లో..



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ విడుదల**


**న్యూఢిల్లీ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు. అయితే సుప్రీంకోర్టులో

మిగతా 2లో..

# అజారుద్దీన్‌పై బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

- గతంలో రాజస్థాన్‌లో ఉప ఎన్నిక అభ్యర్థిని మంత్రి వర్గంలోకి తీసుకుంది
- బీఆర్ఎస్‌కు లాభం చేయడం కోసం చాలా లేట్‌గా బలహీనమైన అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది
- గాంధీభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మహమ్మద్ అజారుద్దీన్‌ను రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసు కోకుండా బీజేపీ కుట్రలు చేస్తోంది. అజారుద్దీన్ దేశ క్రికెట్ జట్టుకు సుధీర్ఘ కాలం కెప్టెన్ గా వ్యవహరించారు. క్రికెట్ లో దేశానికి ఎంతో సేవ చేశారు. దేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన క్రీడాకారుల్లో అజారుద్దీన్ ఒకరు.అజారుద్దీన్ లాంటి విఖ్యాత క్రీడా కారుడికి మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తుంటే బీజేపీ అడ్డుకుంటోంది. అజారుద్దీన్ పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర




చేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ తెర వెనుక బంధం గురించి ఇప్పటికే కల్వకుంట్ల కవిత స్పష్టం చేసింది. వీరిద్దరి తెర వెనక బంధాన్ని ఆమె బయటపెట్టింది. గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ సహకారంతోనే

మిగతా 2లో..

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

- తనచూ పార్టీ మారుతున్నారంటూ దుష్ప్రచారం
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలను కున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



మిగతా 2లో..






## పైకప్పు కూలి రెండు ఆవులు మృతి

**గుండాల, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):**
భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాలలో నిన్న రాత్రి కురిసిన వర్షాల కారణంగా ఇల్లు పైకప్పు కూలి, నరాముల యాదయ్యకు చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. ఆవుల విలువ సుమారు రూ.1.5 లక్షల రూపాయలు. భారీ నష్టం వాటిల్లడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

## జనావాసాల మధ్యలో వైన్స్ షాప్స్ నిర్వహించొద్దు

**సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**



**అడ్డగూడూర్, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** అడ్డగుడూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం,మరియు మీసేవ కేంద్రాల వద్ద వైన్స్ షాప్స్ ను నిర్వహించోదన్ని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రధాన కార్యాలయలు అయిన తహసీల్దార్ కార్యాలయం ఎదుట వైన్స్ షాప్స్ నిర్వహిస్తున్నారు అన్ని అన్నారు.అక్కడ వైన్స్ షాప్స్ నిర్వహించాడం వల్లన ఎక్కువ ప్రజలు గుమికుడి రవాణాకు అసౌకర్యానికి గురిచేస్తున్నారు అన్ని అన్నారు.తక్షణమే నూతనంగా టెండర్లు వచ్చిన వైన్స్ యజమానులు ఊరికి చివరన నిర్వహించాలని కోరుతున్నాము లేని పక్షంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం సినీయర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,శీలం శ్రీను,బండి నర్సింహా స్వామి,గూడెపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామ కుమ్మర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో రాష్ట్ర కుమ్మరి సంఘం ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండల కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్, కో కన్వీనర్ నరుకుడు బిందెల అంజయ్య ల ఆధ్వర్యంలో పల్లెర్ల గ్రామ కుమ్మర సంఘం నూతన కార్యవర్గాన్ని అందరి కుల పెద్దల సమక్షం లో ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.గౌరవ అధ్యక్షులుగా గర్షకోట లక్ష్మి నర్సయ్య,అధ్యక్షులుగా



మద్దికుంట దుర్గయ్య ,ప్రధాన కార్యదర్శిగా గర్షకోట నవీన్ కుమార్,ఉపాధ్యక్షులుగా తాడూరిసత్యనారాయణ,కార్యదర్శిగా గర్షకోట మచ్చగిరి,సహాయ కార్యదర్శిగా మద్దికుంట రమేష్, కోశాధికారిగా గర్షకోట శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులుగా తాడూరి సాయిలు ,గర్షకోట యాదగిరి,గర్షకోట కిష్టయ్య, గర్షకోట పెద్ద నర్సయ్య, మద్దికుంట గోపాల్,గర్షకోట యాదయ్య,గర్షకోట సమ్మయ్య,గర్షకోట నర్సింహా, గర్షకోట వెంకన్న ,కార్యక్రమంలో గర్షకోట మచ్చగిరి, తాడూరి పిచ్చమ్మ,మద్దికుంట సత్తమ్మ, మద్దికుంట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ.లో వర్షపు నీరు చేరి లావాదేవీలు బంద్

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** గత మూడు రోజులుగా వర్షాలతో భాగంగా బుధవారం కురిసిన భారీ వర్షానికి గురువారం మోత్కూరు ఎస్.బి.ఐ బ్యాంక్‌లో వర్షపు నీరు చేరటంతో బ్యాంక్ లావాదేవీలు నిలిచిపోయాయి. దీంతో బ్యాంక్ పనులపై వచ్చిన ప్రజలు బ్యాంక్ మూసి వేయడంతో ఒకింత తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నో ఏళ్లు నుంచి నడుస్తున్న ఈ బ్యాంక్‌లో వర్షపు నీరు ప్రతిసారి ఇబ్బంది




కలిగిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బ్యాంక్ భవన మరమ్మతులు చేయించి భవిష్యత్‌లో ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరుతున్నారు.

# నూతన మద్యం దుకాణాలను ఊరికి దూరంగా ఉండేలా తీసుకోవాలని చర్యలు మున్సిపల్ కమీషనర్, ఎక్సైజ్ సి.ఐ లకు ఎం.డి.ఎఫ్ వినతి

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో త్వరలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 4వైన్స్ షాపులను జనాలకు ఇబ్బందులకు గురి చేయకుండా మద్యం దుకాణాలు (వైన్స్ షాపులు) ఊరికి దూరంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గురువారం నాడు స్థానిక మున్సిపల్ కమీషనర్ , ఎక్సైజ్ శాఖ సి.ఐ లకు మోత్కూరు డెవలఫ్ మెంట్ పోరం కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు.
ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జనావాసాల మధ్య వైన్స్ షాపులను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం,మద్యం మత్తులో మహిళలూ వెళ్తుంటే విచక్షణ రహితంగా మాట్లాడటమే కాకుండా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు ప్రక్కనే వైన్స్ షాపులు ఉండటం వల్ల వివిధ వాహనాలు అతివేగంతో నడుపుతూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఊరికి చివరగా వైన్స్ షాపులు ఉన్నాయని ,కానీ ఇక్కడ మాత్రం ఊరి మధ్యలో ఉండటం ఇందులో ఉన్న మర్మమేమిటో అర్థం కావడం లేదన్నారు. ఊరికి మధ్యలో వైన్స్ షాపులు ఉండటం వల్ల ఆయా షాపుల ముందు వివిధ వాహనాలు అధికమై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పాటు చేయనున్న వైన్స్ షాపుల విషయంలో ఊరికి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం ప్రధాన కార్యదర్శి కనిమెల నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ



గుండగోని రామచంద్రు గౌడ్, బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల, సురేష్ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచం కన్నయ్య నేత , పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ మాజీ అధ్యక్షుడు గుండు శ్రీను నేత , స్థానికులు చిర్రబోయిన కొమురయ్య, పోలినేని స్వామి రాయుడు, పల్లపు సమ్మయ్య,అలకుంట్ల నర్సింహా,,అన్నెపు సతీష్, , బండారు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంత సేవ చేసినా.. కన్న ఊరి ఋణం తీర్చుకోలేను


**- ఎన్ఆర్ఐ దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి**

**రామన్నపేట, అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):**
ఎంత సేవ చేసిన జన్మనిచ్చిన ఋణం తీర్చుకోలేమని మునిపంపుల ఉచిత కంటి పొర చికిత్స శిభిరం నిర్వాహకులు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి (ఎన్ఆర్ఐ) అన్నారు. మునిపంపుల గ్రామంలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో శంకర నేత్రలయ చెన్నై డాక్టర్లతో ఈనెల 22వ తేదీ నుండి ప్రారంభమైన ఉచిత కంటిపొర చికిత్స శిభిరం గురువారం రోజు ముగిసింది. శిభిరం ముగింపు సందర్భంగా ఆపరేషన్ చేసుకున్న వారితో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో శిభిరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పొర చికిత్స శిభిరంలో మొత్తం 2560 మంది ఒపీ నమోదు చేసుకోగా 2119 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేశారు. 122మందికి కంటి ఆపరేషన్ చేశారు. 211మందిని చెన్నై



లో శంకర నెత్రాలాయకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కన్న ఊరు ఋణం తీర్చుకోవడం కోసమే ఈ మహోత్తర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఊరి కోసం ఇంకా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలకు, నిరాటాంకంగా పని చేసిన వాలంటీర్లు,వివిధ యువజన సంఘాలు, అఖిల పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు.కో -ఆర్డినేటర్ తౌలుపునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, దేవిరెడ్డి పద్మ, సమన్వయ కర్తలు బొడ్డుపల్లి వెంకటేశం, గాదె శోభారాణి,శంకర నేత్రలయ కోఆర్డినేటర్ భాను ప్రకాష్,అఖిల పక్ష నాయకులు మన్నెం పద్మారెడ్డి, తాళ్లపల్లి జితేందర్, కట్ట యాదయ్య,గంటెపాక శివ కుమార్,ఉయ్యాల నర్సింహా,ఉడుతల శ్రీనివాస్,తౌలుపునూరి శ్రీనివాస్, గాదె కృష్ణ,బూడిద బిక్షం,చింత గిరి బాబు, తుర్కపల్లి నరేష్, యాదాసు అరుణ్,అజయ్,బత్తిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ విద్యాసంస్థలో మూడు రోజులపాటు క్రీడోత్సవాలు

- **నవంబర్ ఒకటి నుంచి మూడవ తేదీ వరకు ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ మీట్..**
- **ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు**

**మొయినాబాద్ మున్సిపాలిటీ, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** విద్యాసంస్థలోవిద్యార్థులకు శరీర మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం క్రీడల పోటీలను నిర్వహించడం జరుగుతుందని గండిపేట్ కుటీరం ఎన్టీఆర్ విద్యాసంస్థ డీన్ రామారావు పేర్కొన్నారు. గురువారము హిమైత్ నగర్ గండిపేట్ కుటీరంలోని విద్యాసంస్థల్లో నేటి నుంచి జరిగే క్రీడల పోటీలకు సంబంధించిన పోస్టర్ను ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో ఈ సంవత్సరం నవంబర్ 1 నుంచి మూడో తేదీ వరకు వివిధ క్రీడల పోటీలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు ఇంటర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జిల్లా స్థాయిలో దాదాపు 80 పాఠశాలలకు ఆహ్వాన పత్రికలు పంపించడం జరిగిందని తెలిపారు ఇందులో 50 పాఠశాలల పైగానే రెండువేల మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటులో నిర్వహించడం జరిగిందని తెలిపారు ముఖ్యంగా విద్యార్థులకు క్రీడా పోటీలలో కబడ్డీ రన్నింగ్ కోకో పెయింటింగ్ మెహేంది వాగ్ రన్నింగ్ ప్రాసరచన పోటీలు తోపాటు ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేకంగా డ్రగ్స్ పై కాంపిటేషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు యువత దేశంలో ఎటువైపు ప్రయాణిస్తుంది అనే దానిపై హౌ టు మేక్ అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేకంగా డ్రగ్స్ చెడ అలవాట్లకు దూరంగా ఉండే విధంగా ఈ అంశంలో తీసుకొని కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు స్పోర్ట్స్ అండ్ మీట్ కార్యక్రమాలను నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ చైర్మన్ నారా భువనేశ్వరి పాల్గొని ప్రారంభించనున్నట్లు సూచించారు అన్ని విద్యాసంస్థల అన్ని విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థులకు ఆ విద్యా సంస్థల యజమానులు ప్రిన్సిపల్ అధ్యాపకులు పీటీలు కృషి చేస్తే విద్యార్థుల భవిష్యత్తుకు విద్యుత్ తో పాటు క్రీడల్లో రాణించిన వారు అవుతారని కోరారు ఈ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ ఎస్ జె రెడ్డి ఏవో సురేష్ వైస్ ప్రిన్సిపాల్ నర్సింలు మట్టయ్య పిఈటిలు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మోత్కూరు పనకబండ, కూరెళ్ల గ్రామాలకు రాకపోకలు బంద్

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలంలో గత 3రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా వరద తీవ్రతకు రోడ్లన్నీ తెగిపోయి, అనేక ప్రాంతాలలో రాకపోకలు స్తంభించాయి. ప్రధానంగా మోత్కూరు నుండి పనకబండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అటువైపులో ఉన్నా ఓ వెంచర్ దాటగానే ఉన్న కల్వర్టు ఈ వరద ధాటికి పూర్తిగా దెబ్బతింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి గురువారం వరద ఉధృతి పెరగడంతో, కల్వర్టు నిర్మాణానికి వేసిన రింగులు (పైపులు) పూర్తిగా కొట్టుకపోయాయి. దీంతో రోడ్డు పైభాగం మాత్రమే మిగిలి, కింద లోతైన గొయ్యి (గుంత) ఏర్పడింది.
ఈ నేపథ్యంలో పనకబండ, అటువైపునుంచి వెళ్లే పుల్లాయి గూడెం కూరెళ్ళ గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. అత్యవసర పనులు, వైద్య సేవలు, నిత్యావసరాల కోసం పట్టణానికి వెళ్లాల్సిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పుల్లాయిగూడెం, పనకబండ గ్రామ ప్రజలు, రాగిబావి ముశిపట్ల మీదుగా మోత్కూరు,అటు నుంచి హైదరబాద్ పట్టణ ప్రాంతాలకు చేరుకోవాల్సి వస్తుంది.
కూరెళ్ల గ్రామ నుంచి వచ్చే ప్రజలు రహీంఖాన్‌పేట, తుక్కాపురం గ్రామాల మీదుగా మోత్కూరు, ఆత్మ కూరు(ఎం) మీదుగా హైదరాబాద్ వెళ్తున్నారు. ప్రజలకుఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానికులు చెట్ల కొమ్మలను అడ్డుగా పెట్టి, కాపలా నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, దెబ్బతిన్న కల్వర్టును రిపేర్ చేసి, రాకపోకలను పునరుద్ధరించాలని స్థానికులు,అధికారులను కోరుతున్నారు.

### పనకబండ- మోత్కూరు రోడ్డును పరిశీలన

గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బుధవారం రాత్రి మండలంలోని పనకబండబిమోత్కూరు రోడ్డు కొట్టుకపోయింది. దీంతో పనకబండ గ్రామంతో పాటు ఆ గ్రామం మీదుగా వెళ్లే పుల్లాయిగూడెం, రాగిభావి, కూరెళ్ల గ్రామాలకు రాకపోకలు



స్తంభించిపోయాయని ఎం.పి.ఓ.జనార్ధన్ రెడ్డితెలిపారు.
గురువారం నాడు పనకబండ బిబి మోత్కూరు దెబ్బతిన్న రోడ్డును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దారి గుండా వెళ్లే వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, వాహన దారులు ఇతర మార్గాల నుంచి వెళ్లాలని సూచించారు.





# చెరువులా తలపిస్తున్న ఇందిరమ్మ కాలనీ...

**మోత్కూరు, అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య):**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలలో భాగంగా బుధవారం నాడు రాత్రి కురిసిన వర్షానికి మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో గురువారం ఇందిరమ్మ కాలనీలో వరద నీరు చేరి చెరువులా తలపిస్తున్నాయి. భారీ వర్షాలు వచ్చినప్పుడల్లా ఇందిరమ్మ కాలనీలో నీటి సమస్య ఏర్పడుతుందని గ్రామస్తులు తెలిపారు. తమ గ్రామంలో ప్రధాన రహదారి చేస్తున్న కాంట్రాక్టర్ నాణ్యతగా పట్టించుకోకపోవడం వల్ల రోడ్డు డ్యామేజ్ ఏర్పడిందన్నారు.

చెరువుల తలపిస్తున్న ఈ సమస్యను నీరు పోవడానికి పైప్‌లైన్ వేస్తే సమస్య పరిష్కారమౌతుం దన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్ష ణమే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు కోరారు.



# ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు క్రోవత్తుల ర్యాలీ

**అడ్డగూడూర్, అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల వార్షికోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అడ్డగూడూరు మండలం పోలీసు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తానందు పోలీస్ ఆధ్వర్యంలో కొవోత్తుల ర్యాలీ తీసి పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా కొవ్వొత్తుల పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్య



క్రమాలలో భాగంగా అడ్డగూడూరు మండల సబ్‌ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసేది పోలీసులు. ప్రజల రక్షణలో ఎంతోమంది పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను అర్పించారు. ప్రతి ఒక్కరు వారి త్యాగాలను స్మరించుకోవాలి అని తెలి పారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్ ,వసంతరావు, పట్టణ ప్రజలు,నాయకులు,తదితరులుపాల్గొన్నారు.





# ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30 వేలు నష్టపరిహారం చెల్లించాలి

**అడ్డగూడూరు, అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య):**
మొంథా తుపాను కారణంగా మండలంలో వరి పంట నష్టపోయిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 30 వేల రూపాయలు చెల్లించే ఆదుకోవాలని భాజపా మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన అడ్డగూడూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అడ్డగూడూరు మండలంలో ఇప్పటికీ 2000 పైచిలుకు ఎకరాల పంట నష్టం జరిగిందని తెలిపారు. ప్రధానంగా మండల కేంద్రానికి చెందిన కాసర్ల బీరుమల్లు 15 ఎకరాలు భూమిని కవులు తీసుకొని వ్యవసాయం చేస్తుండగా ఈ ఆకల తుఫాన్ వల్ల చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నీట మునిగడంతో త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు ఒకవైపు తీవ్రంగా నష్టపోతుంటే దళారుల వ్యవస్థ మరోవైపు ఆరుగాలం పండించిన పత్తి, ఐకెపి సెంటర్ల లలో పోసిన వరి ధాన్యం తక్కువ ధరలకు కొనుగోలు చేసి మోసం చేస్తుందని ఆరోపించారు . ఈ వరి,, పత్తి తడిసి మొలకెత్తడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. మండలంలోని అధికారులు నష్టపోయిన రైతులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పంట పరహారాన్ని గుర్తించి తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నన్ను బోతూ సైదులు, స్థానిక సంస్థల కన్వీనర్ సోమిరెడ్డి నర్సిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేశ బోయిన నాగరాజు, ప్రధాన కార్యదర్శి లింగాల నరసింహ గౌడ్, కోశాధికారి మరాఠీ కుమారస్వామి, బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి, స్థానిక నాయకులు నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్సు సురేష్ మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్

**మోత్కూరు, అక్టోబర్ 30 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పాలడుగు గ్రామ శివారులో గురువారం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్‌మెన్ ఒర్సు సురేష్ (34) ప్రమాదానికి గురై ఆయన మృతికి కారకులైన సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం నాడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రా న్‌తో కలిసి ఓర్సు సురేష్ మృతదేహాన్ని భువనగిరి జిల్లా హాస్పిటల్ మార్చురీలో సందర్శించి ఆయన కుటుంబానికి పరామర్శించి అనం తరం కుటుంబ సభ్యులు చేస్తున్న రాస్తారోకోకు ఆయన సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మోత్కూరు మండలం ముశిపట్ల,, పనకబండ,రాగి బావి గ్రామాలకు



సంబంధించిన ఏ.ఎల్. ఎం సురేష్‌ను పాలడుగు గ్రామానికి అత్యవసరం లేకున్నా సురేష్‌కు అదనపు పని చేయించి ఈ సందర్భంలో ఎల్. సి తీసుకోకుండా సంబంధిత ఏ. ఇ .అక్కడే ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిండు ప్రాణం బలైపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సురేష్ మృతి కారకులైన ఏఇ ను సస్పెండ్ సస్పెండ్ చేసి అతనీ పై చర్యలు




కోవాలని డిమాండ్ చేశారు. ఆకాల మరణించిన సురేష్ కు ఉద్యోగరీత్యా రావాల్సిన బెనిఫిట్స్ తో పాటు అదనంగా 50 లక్షల ఎక్స్గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాసం కల్పించాలని కోరారు . సురేష్ ఇద్దరు పిల్లల చదువుల పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని నార్కట్‌పల్లి రోడ్డులోని అక్రమ వెంచర్ స్మైల్ హోమ్ నిర్వాకులపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తెలంగాణ వినియోగదారుల




సంఘాల కార్యదర్శి పోచం సోమయ్య ప్రశ్నిం చారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురిసిన వర్షాలలో భాగంగా బుధవారం నాడు ఈ వర్షపు నీరు. ఆ వెంచర్ నుండి మోత్కూరు పెద్ద చెరువుకు వర్షపు నీరు పోకుండా రాతి గోడలు సిసి రోడ్లు వేయడం వలన సుమారు కిలో మీటర్ మేర వర్షం నీరు ఆగిపోవడం వల్ల చుట్టుపక్కల వ్యవసాయ పంటలతో పాటు బోరు బావులు, వెంచర్ పక్కన ఉన్న గృహాలు బేస్ మెంట్ తడిసి కూలిపోయి నష్టపోయే ప్రమాదం ఉందన్నారు ఈ అక్రమ వెంచర్ పై గత మూడు సంవత్సరాల నుండి జిల్లా రెవిన్యూ ,.మున్సిపల్, .ఇరిగేషన్ శాఖ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ వెంచర్ విషయంలో ఓ శాఖ కాసులకు కక్కుర్తి పడి వెంచర్ పర్మిషన్ ఇచ్చిన కారణంగా ఇతర శాఖల అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇదే వెంచర్‌పై జిల్లా కలెక్టర్, ఆర్.డి.ఓ. తహధీల్దార్, .మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకుపోయిన మభ్యపెట్టడం తప్ప ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని అన్నారు.

ఈ వరద నీరు సుమారు పది రోజులు గడిస్తే తప్పా చెరువులోకి పోకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ వరద నీటిపై సంబంధిత శాఖలు అధికారులు తక్షణమే స్పందించి వర్షపు నీరును చెరువులోకి పోయేటట్టు చర్యలు తీసుకొని వ్యవసాయ దారులను గృహ యజమానులను నష్టపోకుండా చూడాలని ఉన్నతాధికారులను సోమయ్య కోరారు.






# పాటిమాట్ల ఐకెపి సెంటర్ పరిశీలించిన తహశీల్దార్

**మోత్కూరు, అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్‌ను గురువారం నాడు తహశీల్దార్ పి.జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులలో వర్షాలు వచ్చే అవకాశం ఉందని రైతులు టార్పాలిన్ లు కప్పుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఐకెపి నిర్వాహకులకు ఆమె ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలోని మల్లికార్జున చారి చెందిన కూలిన పెంకుటిల్లు ప మండలంలోని ముషిపట్ల గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన పెంకుటిల్లు కూలీ పోవడంతో ఆయా ఇండ్లను ఆమె పరిశీలించి, రానున్న రెండు మూడు రోజులలో వర్షాలు ఉన్నందున సురక్షిత కేంద్రాలకు వెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆర్ ఐ సుమన్ ఉన్నారు.

# ఇల్లు కోల్పోయిన నిరుపేద కుటుంబానికి నిత్యవసరాల సరుకులు అందజేత

**మోత్కూరు, అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య):** గత మూడు రోజుల కురుస్తున్న వర్షాలతో భాగంగా బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మోత్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పరిధిలో ఓ పెంకుటిల్లులో నివసిస్తున్న స్థానికుల మల్లి కార్జున చారిపై ఇంటి కప్పు పూర్తిగా కూలిపోయింది. అదృష్టవశాత్తు మల్లికార్జున



చారి ప్రాణాపాయంతో బయటపడ్డారు. ఈ విషయాన్ని స్థానికులు ద్వారా తెలుసు కున్న భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి స్పందించి మున్సిపల్ కమీషనర్. కె సతీష్ కుమార్‌తో చరవాణి మాట్లాడి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఆదేశించ డంతో తక్షణమే కమీషనర్ బాధితునికి నిత్యవసర సరుకులు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పోచం కన్నయ్య పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుల జంపాల యోగానందం, మోత్కూరు పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు మోత్కూరు సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేదిస్తే ఉపేక్షించేది లేదు

## - రాజేందర్, ఎస్సై కోటపల్లి

**చెన్నూరు, అక్టోబర్ 30. (వార్త వేదిక సూర్య) :**
మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేధింపులకు గురి చేయడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని కోటపల్లి ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు. ఇటీవలే మండలంలోని వెంచపల్లి గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో వేధిస్తున్న




ఆలుగామ గ్రామానికి చెందిన అంబాల సాయి కుమార్ అనే యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. యువతిని బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తూ గ్రామంలో పోస్టర్లు అంటించగా యువతి పిర్యాదు మేరకు విచారణ జరిపి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని, దానిని మరిచి వారిని వేదించడం, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సబబు కాదని, అలాంటి చర్యలకు పాల్పడేవారెంతవారైనా చట్టపరమైన చర్యలు తప్పవని, వేధింపులకు గురయ్యే మహిళలు ధైర్యంగా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## పాలడుగులో విద్యుత్ షాక్‌కు గురై అసిస్టెంట్ లైన్‌మెన్ సురేష్ మృతి

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో విధ్యుత్ షాక్‌కు గురై అసిస్టెంట్ లైన్‌మెన్ ఒర్సు సురేష్ (34) మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దత్త ప్పగూడెం, పాలడుగు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోత్కూరు విద్యుత్ కార్యాలయంలో ఏఎల్ఎం (అసిస్టెంట్ లైన్ మేన్)గా విధులు నిర్వహిస్తున్న ఓర్సు సురేష్ అనే యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. గత రెండు, మూడు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా పాలడుగు గ్రామ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగిపోవడంతో సురేష్ మరి కొంతమంది తమ సిబ్బందితో కలిసి మరమ్మత్తు పనులు గురువారం నాడు చేపట్టారు. ఈ క్రమంలో 11 కెవి లైన్‌ను ఆఫ్ చేసిన తర్వాత ట్రాన్స్‌ఫార్మర్‌ను గద్దెపైకి ఎత్తి అమర్చే ప్రయత్నం చేస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. తక్షణమే తోటి సిబ్బంది, గ్రామస్తులు స్పందించి సురేష్‌ను 108 అంబులెన్స్ ద్వారా భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకునే లోపు ఆయన మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు.మృతుడు దత్తప్పగూడెం గ్రామానికి చెందినవాడు కాగా, ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత మూడు సంవత్సరాలుగా ముశిపట్ల, పనకబండ గ్రామాల పరిధిలో ఏ.ఎల్.ఎం.గా విధులు నిర్వర్తిస్తున్నారు. దత్తప్పగూడెం గ్రామంలో ప్రజలందరితో కలుపుపోయే సురేష్ ఆయన మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు క్వింటాకు 10 వేలు నష్టపరిహారం అందించాలి

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** గత మూడు రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాలకు మోత్కూరు మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొట్టుకపోయిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు వెంకట్ తెలిపారు. గురువారం నాడు ఈ మేరకు స్థానిక మార్కెట్ యార్డులో నష్టపోయిన రైతుల ధాన్యాన్ని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం పండించిన రైతుల పంట తడిసి ముద్దయి చేతికి రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు .మార్కెట్ సిబ్బంది రైతులకు మేచర్ వేయకుండా అలసత్వం చేయడమే కాకుండా అటు ధాన్యం కొనుగోలు చేయకుండా దళారులకు అవకాశం కల్పించేలా చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ఆకాల వర్షాలకు కొట్టుకపోయిన ధాన్యానికి క్వింటాకు 10 వేల రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వెంకట్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్ మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, పట్టణ నాయకులు గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీ నర్సయ్య, నిలిగొండఅశోక్, బుర్ర నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్న తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు


**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాలతో బోరబండ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ గెలుపు కోసం మోత్కూరు మండల కాంగ్రెస్ నాయకులు




గురువారం నాడు ఇంటి ఇంటికి తిరిగి ప్రచార కరపత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న సంక్షేమ పథకాలను వివరించి, నవీన్ యాదవ్‌ను ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు మందుల సూర్యకిరణ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్,తుంగతుర్తి నియోజకవర్గ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ జగన్ లాల్ నాయక్ గారి మేనకోడలు సబావత్ నీలావతి,లక్పతి కూతురు డాక్టర్ దీప్తిడాక్టర్ రవి కిరణ్ నాయక్ ల వివాహం హైదరాబాద్ లోని కోత్తపేట్ వైష్ణవి బాంక్వెట్ హాల్లో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో అమర్సింగ్ తిలావత్,రాజు నాయక్, కిరణ్ నాయక్,మున్న ,గడిగ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి : సిపిఎం

**నల్లగొండ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 9 వ వార్డు నరసప్ప గూడెంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా ధాన్యం తడిసి మొలకలు వచ్చాయని రంగు మారిందని అన్నారు రైతు కష్టపడి పండించి తీసుకొచ్చిన ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం



రీత్యా తేమశాతాన్ని 20 వరకు ఉన్న తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో భద్రపరచుకోవడానికి పట్టాలు కూడా అందుబాటులో లేవని తేమశాతం వచ్చిన తర్వాత బస్తాలు ఇవ్వకపోవడంతో వర్షాలకు తడిసి మళ్ళీ తేమశాతం పెరుగుతుందని అన్నారు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అవుత రవీందర్, సర్దార్ అలీ ,అక్కలాయిగూడెం శాఖ కార్యదర్శి బచ్చగొని మల్లేష్, సభ్యులు బొమ్మ నాగరాజు, రైతులు పిల్లి మల్లేష్, తోకల వెంకన్న, చిన్నాల యాదయ్య, బచ్చగోని వెంకన్న, పిల్లి వెంకటమ్మ ,నాగమణి, రేణుక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో సైకిల్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుండి జిల్లా ఎస్పీ సైకిల్ ర్యాలీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొని రామగిరి మీదుగా క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది,పట్టణ యువకులు, విద్యార్థులతో కలిసి అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ విధి నిర్వహణలో అమరులైన అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. దీనిలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలో పోలీస్ అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. శాంతి, భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారి ఆత్మ కు శాంతి కలగాలని అన్నారు. జిల్లా పోలీస్ ప్రజా రక్షణే ధ్యేయంగా రాత్రనకా, పగలనకా అనుక్షణం శాంతి భద్రతల పరిం




క్షణలో నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య



శ్రీను నాయక్ ఆర్ఐలు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరి బాబు ఎస్సైలు సైదులు, శంకర్, గోపాల్ రావు,వీరబాబు, శ్రావణి, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మొంథా తుఫాను ఎఫెక్ట్.. 334 లోకేషన్స్‌లో 230 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయి..

**నల్లగొండ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..”రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉన్నది.మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్ బి రోడ్లు 334 లోకేషన్స్ లో 230 కి.మీ దెబ్బతిన్నాయి.నిన్న మా ఆర్ అండ్ బి ఈఎన్సి,సి.ఈ లు,ఫీల్డ్ ఇంజనీర్లను అప్రమత్తం చేశాను అన్నారు.

ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాం.

దెబ్బతిన్న,కోతకు గురైన రోడ్లు,బ్రిడ్జిలు, కాజ్ వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు 7కోట్లు,శాశ్వత పునరుద్ధరణకు 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందనీ అధికారులు అంచనాలు రూపొందించారని తెలిపారు.

తుపాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు.వరి,పత్తి పంటలు పెద్ద ఎత్తున



దెబ్బతిన్నాయి. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకెపి సెంటర్లో ఉన్నది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం

తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలని కోరారు. సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా..మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండి. పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ చైర్మన్ లలిత్ కుమార్ గుప్తా ను ముంబై వెళ్లి మరి కలసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను.తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం పై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారికి రిక్వెస్ట్ చేస్తున్న” అని మంత్రి అన్నారు.మినిస్టర్ క్వార్టర్స్ నుండి పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తో పాటు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా ఉన్నారు.

## ఉప్పరపల్లి గ్రామంలో పర్యంటించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్ర ముప్పును ఎదుర్కొన్న చింతపల్లి మండలంలోని ఉప్పరపల్లి గ్రామాన్ని గురు వారం నాడు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రత్యక్షంగా సందర్శించారు. ముంపు ప్రాంతాలను జిల్లా అధికారు లతో కలిసి పర్యటించి, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతో రాకపోకలు అంతరాయం కలిగిన విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే బాలునాయక్ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తదనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఉప్పరపల్లి గ్రామానికి నాలువైపులా రోడ్లు దెబ్బతినడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా రూ. 6 కోట్ల రూపాయల వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా



రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో సమన్వయం చేసి గ్రామానికి కావాల్సిన డాంబర్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా నాంపల్లికి వెళ్ళే దారిలో లో లెవల్ కల్వర్ట్ నిర్మాణానికి కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు, ఇలాంటి విపత్తు పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలని, పంట పొలాల్లో నీటి ముప్పు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కొండల్ యాదవ్, స్వాతి యాదయ్య, మెండే వెంకటయ్య, శ్రీశైలం, ఉజ్జిని రవీందర్ రావు, మెండే శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మెండే బిక్షం, నేతాళ్ళ నర్సింహం తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

### కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సెంటర్ ఇంఛార్జీకి షోకాజు నోటీసు జారీ

**నల్లగొండ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు,లారీల ఏర్పాటులో నిర్లక్ష్యం వహించినందుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. తుఫాను కారణంగా గత రెండు, మూడు రోజులు గా వర్షం వల్ల కొనుగోలు కేంద్రం లోని ధాన్యం తడిసిపోయింది. కొంత మంది రైతులనుండి ధాన్యం కొన్నప్పటికి సకాలంలో లారీ రాకపోవటం ,టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం తడిసి పోయింది.సెంటర్ ఇన్చార్జి తమకు టార్పాలిన్లు ఇవ్వలేదని, కొన్న ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయలేదని రైతులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఈ విషయంపై ఆగ్రహించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు



గాను కేంద్రం ఇంచార్జ్‌కి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.

ధాన్యంకొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, దీనివల్ల ధాన్యం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడతారని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు



పంపించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ఉన్నారు.


## ఆకాల వర్షానికి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 20 వేలు నష్టపరిహారం చెల్లించాలి

### - భాజపా డిమాండ్

**మోత్కూరు, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అరెగూడెంలో రైతు నల్ల మాసిరెడ్డి ఆరు ఎకరాల వరి,మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పోచం సోమయ్య ఒక్క ఎకరం పంట చేను మొత్తం నీట మునిగిందని భాజపా పట్టణ అధ్యక్షురాలు చాలా మంజులా రెడ్డి అన్నారు గురువారం నాడు రైతులు మాసిరెడ్డి, సోమయ్య ల వ్యవసాయ పొలాలను ఆమె పట్టణ భాజపా నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికి వచ్చినట్టే వచ్చి బుధవారం నాడు ఆకాల వర్షాల వల్ల పొలాల పూర్తిగా నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో స్మైలీ వెంచర్ వల్ల పైనున్న రైతుల పొలాలన్నీ నీట మునిగి పోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేద న్నారు. ఈ అకాలవర్షాల వల్ల నష్టపోయిన రైతులందరికీయుద్ధ ప్రాతి పదికన ఎకరానికి 50,000 రూపాయలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్ర మంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ,ఉపాధ్యక్షుడు కందుకూరి ప్రకాష్, మాజీ ఉపాధ్యక్షుడు చేకూరి మల్లేశం,, వంగాల శ్రీను,, యాకు తదితరులు పాల్గొన్నారు.





## శివగౌడ్-శ్రావ్యల వివాహ వేడుకకు హాజరైన కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి సర్పంచ్ అమర్నాథ్ గౌడ్ మరదలు పాలకుర్ల జంగయ్య గౌడ్,అండాలు కూతురు శ్రావ్యశివ గౌడ్ గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కోప్పుల అమర్నద్ గౌడ్ ,కిరణ్ నాయక్,మోగుతాల దుర్గయ్య గౌడ్, జైపాల్ నాయక్,మున్న, సైదులు తదితరులు పాల్గొన్నారు



**దేవరకొండ అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):**
గురువారం రోజు ఉదయం దేవరకొండ పట్టణానికి చెందిన ఆంజనేయ స్వాముల బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముంథా తుఫాన్ వల్ల నష్టపోయిన వరి పంటలను అగ్రికల్చర్ ఏఈఓతో కలిసి పరిశీలించిన బెజ్జం సాయి

**నల్లగొండ, అక్టోబర్ 30 (వార్తా వేదిక సూర్య):** దామరచర్ల మండలం కొండ్రపోల్ క్లస్టర్ ఏఈఓ సైదులు నాయక్ తో ఈరోజు దిలావర్ పూర్ గ్రామంలో ముంతా తుఫాన్ తో ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన పంట పొలాలు నేలకోరిగిన విషయం



తెలుసుకొని, పంట పొలాలకు వెళ్లి జరిగిన నష్టాన్ని సుమారు 100 ఎకరాల నష్టాన్ని చూపించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు న్యాయం చేయాలని, దిలావర్పూర్ మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి దిలావర్పూర్ రైతుల పక్షాన మనవి చేసారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

**దేవరకొండ అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):**
పి ఏ పల్లి మండలం అంగడి పేట స్టేజి దగ్గర సాయి మణికంఠ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించిన



బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - అందుగుల సైదులు డిమాండ్




**దేవరకొండ అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):** మొంథా తుఫాన్ వల్ల నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాలలో విపరీతమైన తుఫాన్ రావడం వల్ల వరి పంటలు పత్తి వివిధ రకాల పంటలు నష్టపోవడం జరిగింది మరియు పశువులు గొర్రెలు మేకలు చనిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మీద మీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న నష్టం జరిగిన రైతుల అందర్నీ గుర్తించి వారికి నష్టపరిహారం కచ్చితంగా చెల్లించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ డిమాండ్ చేశారు అదేవిధంగా వివిధ మండలాలలో వరదలు భీభత్సంగా రోడ్లమీద రావడం వల్ల రవాణా దారులు ఎక్కడికక్కడే కొట్టుకపోవడం జరిగింది ప్రజలు ఊర్లో నుండి బయటికి వెళ్లాలంటే వెళ్లకుండా రహదారులు కొట్టుకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున రాకపోకలు ఎక్కడైతే నిలిచిపోయావో అక్కడ వెంటనే పనులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని తెలియజేయడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరలైన అభివృద్ధి నోచుకోలేదు నల్గొండ జిల్లా కనీసం మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను అధికారులు గుర్తించి నష్టపరిహారం వారి అకౌంట్లో డిపాజి ట్ చేయాలని డిమాండ్ తెలియజేయడం జరిగింది

# జిల్లా అధికారులతో తుఫాను ప్రభావంపై సీఎం వీడియో కాన్ఫరెన్స్


**నల్లగొండ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం అయినందున అనుకోని



ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలి. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలి. ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి.

వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో



అందుబాటులో ఉండాలి.క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి .ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, తదితరులు మాట్లాడారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

**జిల్లా, డివిజన్,మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా ఈనెల 27 నుండి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్,మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లకూడదని,విధులకు గైర్హాజరు కావద్దని, వారి కార్య స్థానాలలోనే ఉండాలని చెప్పారు. వర్షాలు,సంబంధిత సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తున్నదని, వర్షాలకు సంబంధించి కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 1800 425 1442 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా అధికారులతో పాటు, డివిజన్, మండల క్షేత్రస్థాయిలో అందరు అధికారులు, సిబ్బంది



అందుబాటులో ఉండాలి. ఎవరికి ఎలాంటి సెలవులు ఇవ్వడం జరగదు, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో ముఖ్యమైన శాఖల అధికారులు వారి సిబ్బందిని ఏర్పాటు చేయాలి. లోతట్టు ప్రాంతాలు, లో లెవెల్ కాజ్ వే లు, బ్రిడ్జిలు చెరువులు, వాగులు, వంకలు, కల్వర్టులు, నీటి వనరుల వద్ద సిబ్బందిని ఉంచాలి. కల్వర్టులు కాజ్ వే లు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రజలు వాటిని దాటి వెళ్లేందుకు అంగీకరించకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలి .ఇతర మార్గాల గుండా వెళ్లేలా డైవర్ట్ చేయాలి. చెరువులు, కుంటలు తెగిపోకుండా, పొలాలు నీట మునిగిపోకుండా ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అవసరమైదా వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ ,ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్ విద్యుత్తు తదితర శాఖలు ఒకరికొకరుతో సమన్వయంతో పనిచేయాలి. వర్షాలు,నష్టాలకు సంబంధించి తక్షణమే స్పందించే విధంగా బృందాలు ఏర్పాటు చేసుకోవాలి.

డివిజన్, మండల స్థాయి అధికారులు తుఫాను నష్టం వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్కు తెలియజేయాలి. ఏదైనా పెద్ద సంఘటన సంభవించినప్పుడు తక్షణమే ఫోన్ ద్వారా తెలియజేస్తూ, రాతపూర్వకంగా నివేదికలను పంపించాలి. అనుమతి లేకుండా ఎవరు సెలవుపై వెళ్లవద్దని, విధులకు గైర్హాజరు కావద్దని ఆమె ఆదేశించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు ఉన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా నాయకులు

**నల్లగొండ,అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య):** రైతుల పంటలు మార్కెట్లలో అమ్మకానికి వచ్చిన సమయంలో వర్షాల కారణంగా తీవ్ర నష్టం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు.

సిపిఎం ఆధ్వర్యంలో నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..“ఈ సంవత్సరం రైతాంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. వరి నాటినప్పటి నుండి యూరియా దొరకక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు పండిన పంటను అమ్మాలనుకున్నా వర్షం ఒకవైపు, రైస్ మిల్లర్ల సిండికేట్ మరోవైపు రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది,” అని తెలిపారు.



లారీ ఒక్కదానికి 4 నుండి 13 క్వింటాళ్ల ధాన్యాన్ని కట్ చేయడం తీవ్రమైన అన్యాయమని ఆయన అన్నారు. గతంలో పంట నాణ్యత ఆధారంగా కోతలు విధించని ప్రభుత్వం, ఈసారి ఎందుకు ఇలా జరుగుతోందని రైతులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపడం, జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ లోపం తీవ్రంగా ఉందని ఆయన విమర్శించారు. “జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లను ఆజమాయిష్ చేసే స్థితిలో లేదు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలి. ఇప్పటికే పత్తి రైతులు తీవ్ర నష్టపోయారు, పెట్టుబడులు కూడా తిరిగి రాని స్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ కూడా నేటికీ రాలేదు,” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపు రాజు, మండల కమిటీ సభ్యులు సైదులు, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, కట్ట అంజయ్య, జంజిరాల శ్రీను ప్రతాపరెడ్డి, వెంకన్న, రుద్రాక్షి రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెనూ సక్రమంగా అమలు చేయాలి

- ప్రభుత్వ హాస్టల్స్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి
- కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి.
- తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి
- ప్రభుత్వం మొద్దునిద్రను వీడి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**దేవరకొండ అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య ):**
ఎస్సీ,బీసీ,ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు



చేయాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు గురువారం దేవరకొండ పట్టణంలోని బీసీ హాస్టల్ ను బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అని ఆయన కోరారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం



కారణంగా మసకబారుతున్నాయని అన్నారు. తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి అని డిమాండు చేశారు. బీసీ,ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ ను ప్రభుత్వం గాలికి వదిలి వేసింది అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ పాల్గొన్నారు మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, చాట్ల ప్రశాంత్, అనిల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారుద.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని SFI డిమాండ్

### చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించుతాం

### తక్షణమే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని SFI డిమాండ్

**నాంపల్లి అక్టోబర్ 30 (వార్త వేదిక సూర్య)**


నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో .భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగం గా నాంపల్లి మండలం కేంద్రంలో ఆదర్శ ప్రభుత్వ జూనియర్ కళాశాల బంద్ నిర్వహించడం జరిగింది.అనంతరం నాంపల్లి మండలనాయకులు విశ్వతేజ నాయక్ మల్లిఖార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పి న ముఖ్యమంత్రి మాటలు కోటలు దాడుతున్నాయి తప్ప ఆచరణ గడప దాటడం లేదని అన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుంటే స్వయంగా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు కళాశాలలో నడపలేమంటూ తెలంగాణ రాష్ట్రంలో సమ్మెబాట పడుతుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని లూటీ చేస్తూ విద్యార్థుల ఇవ్వవలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా స్కాలర్షిప్ ఫీజ్ నెంబర్స్ మెంటల్




అడుగుతున్న కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల పక్షాన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి తప్ప తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే జీతమైనా కనీసం ఒక నెల పెండింగ్లో ఉందాముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ,బీసీ, పేద మధ్యతరగతి విద్యార్థులు కేవలం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ అడుగుతున్నారు తప్ప రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మినిస్టర్ పోస్టు గాని అసెంబ్లీలో సీటు గాని మా విద్యార్థులు అడగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై చావు రేవో తెలుసుకుంటామని విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వం పునాదులు కదులుతాయి అన్న సత్యాన్ని మర్చిపోవద్దు అని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యా సంస్థల బంద్కు ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మద్దతు తెలియజేయడం జరిగింది.విద్యార్థులను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేస్తుందని చెప్పారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్ర మంలో కిరణ్, నవదీప్ రియాజ్, సాయి,సాయి వేంకట్ ,ఆడిల్,చైతు వేణు, వరుణ్, కార్తీక్,సంపత్, తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# బీసీ బాలుర గురుకుల పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు తక్షణం కల్పించాలి

**దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్**

దేవరకొండ, అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):

ఇటీవల తెలంగాణలో విస్తృతంగా ప్రభావం చూపిన మెంతా తుఫాన్ కారణంగా అనేక ప్రాంతాలు తీవ్ర వర్షాల బారిన పడి నష్టం చవిచూశాయి. ఈ నేపథ్యంలో దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల కూడా ముంపు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ గారు నేడు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఎమ్మెల్యే ముందుగా తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల, పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. వర్షపు నీరు తరగతి గదుల్లోకి చేరడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం మీడియాతో



మాట్లాడుతూ మెంతా తుఫాన్ వల్ల అనేక గ్రామాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నాయి. విద్యార్థులు చదువుకునే పాఠశాలలు ఇలాంటి పరిస్థితుల్లో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కొమ్మేపల్లి గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నీరు నిల్వ ఉండటం, గదులు దెబ్బతినడం వంటి అంశాలు నిర్లక్ష్యం చేయరాదని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత మరియు విద్యా ప్రమాణాలు కాపాడడం ప్రభుత్వం బాధ్యతని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు తక్షణం కల్పించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారి చేశారు. తరగతులు నిలిచిపోకుండా విద్యార్థుల సిలబస్ సమయానికి పూర్తయ్యేలా ప్రత్యేక బోధనా ప్రణాళిక రూపొందించాలని కోరారు

వర్షపు నీటితో నిండిన తరగతి గదులు, ఆవరణ, మురుగునీటి వ్యవస్థను తక్షణం శుభ్రపరిచి విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ పర్యటనలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో డానియల్, ఎమ్మార్వో, విద్యా శాఖ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు

# పార్టీ మారుతున్నానని.. కావాలని టిఆర్ఎస్ వాళ్లు, మా పార్టీలోని కొందరు నాపై దుష్ప్రచారం చేస్తున్నారు

**క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటా**

**రాజకీయంగా నేను ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు నేనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను**

**నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మొద్దు**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 30(వార్తా వేదిక సూర్య):

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజలు నిర్వహించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం పరిశీలించారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవలసిన చర్యలతో అధికారులతో చర్చించే అధికారులకు పలు సూచనలు ఆయన చేశారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ డెవలప్మెంట్‌కు 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్దుకోను ఉందని అన్నారు. చౌటుప్పల్ చెరువు నుండి ఏలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు



వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరదనీరును డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పింది తప్పిందని ఆయన తెలిపారు ప్రజలకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. పార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు, బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దన్నారు. నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తానని ఆయన తెలిపారు. నేను ప్రస్తుతం క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్త ,మరియు ఎమ్మెల్యేను పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని



చేస్తానన్నారు.

నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదన్నారు మునుగోడు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అమలు ఎన్నికల ఇంచార్జ్ పప్పు రాజు గౌడ్, ఆర్డిఓ శేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,సుర్వి నరసింహా గౌడ్ కాసర్ల శ్రీనివాసరెడ్డి పాక చిరంజీవి,సంధగళ్ళ సతీష్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






ఊర చెరువులో గండి కొట్టి నీటిని పంపిస్తున్న దృశ్యాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి మరియు మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ బాబు రాజు గౌడ్, ఊర చెరువుకు గండి కొడుతున్న అధికారులు

# నిండిన ఊర చెరువు...

**ముందు జాగ్రత్త చర్యగా చెరువుకు గండి కొట్టి డ్రైనేజీ ద్వారా నీరు విడుదల**

చౌటుప్పల్, అక్టోబర్ 30 (వార్తా వేదిక సూర్య):

చౌటుప్పల్ ఊర చెరువు నిండడంతో గురువారం ఉదయం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ బాబు రాజ గౌడ్ తో కలిసి చౌటుప్పల ఉర చెరువును పరిశీలించారు. ప్రజలకు చెరువు వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు లక్కారం చెరువు నుండి చౌటుప్పల్ చెరువులోకి నీరు వస్తున్నందున మీరు చెరువులోకి చేరుతున్నంతో చెరువు నిండుతున్నంతో వచ్చిన నీటిని ముందు జాగ్రత్త చర్యగా చెరువుకు గండి కొట్టి డ్రైనేజీ ద్వారా నీటిని పంపిస్తున్నారు. చౌటుప్పల్ పట్టణానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు



జాగ్రత్త చర్యగా ప్రణాళికలు రూపొందించి మరమతుల పనులు చేపట్టారు. గురువారం ఉదయం కమిషనర్ వెంకటరామిరెడ్డి మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ కలిసి చౌటుప్పల్ ముంపు ప్రాంతాన్ని ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకునేందుకు పరిశీలించారు వెంటనే తక్షణ మర్మంతులను చేయాలని సంబంధిత సిబ్బందికి పనులు అప్పజెప్పారు చెరువు వద్ద మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు వాటర్ పరిస్థితిని పరిశీలిస్తున్నారు ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు మునుగోడు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు చెరువు పరిస్థితిని అధికారులు సంబంధిత అధికారులు చెరువు పరిస్థితిని ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డికి తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు తక్షణమే చర్యలు చేపడుతున్నారు.

ప్రజలకు ఎలాంటి కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా నీటిని తరలిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల విప్లవ గౌడ్, పాక చిరంజీవి, సంధగళ్ళ సతీష్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, తూర్పునూరి రవి, పోలోజు శ్రీనివాస చారి, ఎరుకల సాయి గౌడ్, సంధగళ్ళ కిరణ్ గౌడ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రైతులు పండించిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం..

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ, అక్టోబర్ 30 (వార్తా వేదిక సూర్య):

ఈ ఖరీఫ్ లో రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.రైస్ మిల్లర్లు ఎలాంటి జాప్యం లేకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దించుకోవాలని కోరారు.గురువారం ఆమె మిర్యాలగూడలోని రామకృష్ణ రైస్ మిల్ ను తనిఖీ చేసి మిల్లింగ్ కెపాసిటీ, బ్యాంకు గ్యారంటీ, బాయిల్డ్ రైస్ ప్రక్రియ తదితర అంశాలపై రైస్ మిల్లు యజమానితో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలు లో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో లక్ష 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం 290 కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని,దేవరకొండ



ప్రాంతంలో మరికొన్ని కేంద్రాలను ప్రారంభించాల్సి ఉందని, అయితే అక్కడ పంట కొంత ఆలస్యంగా వస్తుందని, సాధ్యమైనంత త్వరగా అక్కడ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్లు జిల్లాలో ధాన్యాన్ని వీలైనంత త్వరగా దించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాగే మిల్లర్లు అందరూ ధాన్యాన్ని దించుకోవాలని, ఎలాంటి జాప్యం చేయవద్దు అని చెప్పారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ,ధాన్యం సేకరణ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం జారీచేసిన సూచనలను తూ.చా తప్పకుండా పాటించి రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని ఆమె వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ, ఇతర అధికారులు ఉన్నారు.




## తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల నుతన కమిటీ

నాంపల్లి, అక్టోబర్ 30(వార్త వేదిక సూర్య): నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు సిఐటియు కార్యాలయంలో తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా పిల్లి మోహన్ ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి వెంకటేష్ ఉపాధ్యక్షులుగా వట్టి కోటి వెంకటయ్య గడ్డం ఎల్లేష్ పగిళ్ల నాగార్జున సహాయ కార్యదర్శిగా వట్టికోటి కిరణ్, జబ్బు శంకర్, దోటి వెంకన్న, కోశాధికారిగా పంగ వెంకటయ్య,ను మరో ఎనిమిది మందితో కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమస్యలపై పని ముందుంటామని వారన్నారు.

## వర్ష బీభత్సం రైతుని ముంచింది

**సిపిఐ(ఎం) మండల బృందం**

**నష్టపోయిన పంటల పరిశీలన**

**నాంపల్లి చంద్రమౌళి సిపిఐఎం మండల కార్యదర్శి**

నాంపల్లి, అక్టోబర్ 30(వార్త విద్య సూర్య):

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో వర్షాల బీభత్సానికి పంట నష్టపోయిన రైతుల పంటల సిపిఐ(ఎం) బృందం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ.. నాంపల్లి మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ వర్షం బీభత్సం గా కురిసినది దీనివలన పత్తి వరి చేను పంటలు తీవ్రంగా నష్టపోయినాయి వరి పంట ఐకెపి సహకార సొసైటీ కొనుగోలు




కేంద్రాలలో దాన్యము నీళ్లలో ఉన్నది పూర్తిగా తడిసిపోయినది మొలకలు వస్తున్నాయి అని అన్నారు వారం రోజులు అవుతావున్న కాంట ఇంతవరకు వేయలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వర్ష బీభత్సానికి వరి పత్తి ఇతరుల పంటలు వాగులు కాలువలు పొంగిపొర్లుడంతో రవాణా వ్యవస్థ రోడ్లు తెగిపోవడంతో పూర్తిగా నష్టపోయి రైతులు కన్నీరు అవుతున్నారు అని పంటను నిండా ముంచి రైతులకు కన్నీరే మిగిలిందని అప్పులు చేసి విత్తనాలు ఎరువులు తెచ్చి ఆరుగాలం శ్రమించి చెమటూర్చి పండించిన పంట నీటి పాలైతే ఆ రైతు గోస చెప్పరానిదని ఆయన అన్నారు సందర్శించడానికి సిపిఎం బృందం మండల స్థాయిలో పర్యటనలు చేసి రైతులకు అండగా నిలబడుతుంది సిపిఎం అని ఆయన తెలిపారు మండల వ్యాప్తంగా పంట నష్టంపై అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం రైతులకి చెల్లించాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం పెరుమాండ్ల రాజు నరేష్ రైతులు తిరుమనికొండలు, బోదాసు అంజయ్య బెక్కం శ్రీనివాస్ బేక్యం రమేష్ తిరుమణి రమేష్ బేక్యం నరేష్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## వర్షానికి ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు జాగ్రత్తలు తీసుకోవాలి

నల్లగొండ , అక్టోబర్ 30 (వార్తా వేదిక సూర్య):

వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి నల్గొండ జిల్లా, మాడుగుల పల్లి మండలం, చిరుమర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా మొంథా తుఫాను కారణంగా గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఐకెపి కేంద్రంలోని ధాన్యం తడిసి రంగు మారిపోగా ధాన్యం కొనుగోలు విషయంలో చిరుమర్తి కొనుగోలు కేంద్రానికి



అనుసంధానం చేసిన రైస్ మిల్లుతో సమన్వయం చేసుకుని ధాన్యం దించుకునేలా చూడాలని డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి కి సూచించారు. ఎక్కువ రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచవద్దని, వర్షాలను దృష్టిలో ఉంచుకొని దాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. టార్పాలిన్లు,లారీల సమస్య లేకుండా ముందే చూసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అయితే ఈ కేంద్రంలో కేవలం నలుగురు రైతులకు చెందిన ధాన్యం మాత్రమే వర్షానికి తడిసిపోయి రంగుమారిపోయినట్లు డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకతేష్, పౌరసరఫరాల డిఎం గోపికృష్ణ, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

వార్త వేదిక సూర్య
www.vaarthavedhikasurya.com
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# రాజమౌళి-మహేశ్‌బాబు కాంబో

## కొత్త సినిమా విశేషాలు పంచుకోనున్న రాజమౌళి

రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 'ఎస్ఎస్ఎంబి 29' అని, గ్లోబ్ ట్రాట్టింగ్ మూవీ అని రకరకాలుగా పిలుస్తున్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం చాలా సీక్రెట్‌గా జరిపించారు రాజమౌళి. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్లో చాలా సీక్రెట్‌గా, పగడ్బందీగా ఓపెనింగ్ జరిపి, ఆ రోజు నుంచే కొన్నాళ్లపాటు షూటింగ్ కూడా జరిపారు. ఇటీవలే ఒక షెడ్యూల్ షూటింగ్ కోసం కెన్యా కూడా వెళ్లి వచ్చింది టీమ్. ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ వేదికగా ఈ సినిమాకి సంబంధించి ఒక పెద్ద ఈవెంట్ నిర్వహిస్తున్నారు రాజమౌళి. కే.ఎల్. నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈవెంట్‌లో సినిమాకి సంబంధించిన అనేక విషయాలను వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా రాజమౌళి తన సినిమాలు మొదలుపెట్టే ముందు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, సినిమా ఎలా ఉంటుందో ముందే చెప్పేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఇప్పుడు ఈవెంట్ నిర్వహించడానికి కారణం ఏంటి అనేది



మాత్రం తెలియదు. నవంబర్ 15వ తేదీ జరగాల్సిన ఈవెంట్‌కు సంబంధించి ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభమైనట్లుగా సమాచారం

# నేడు బాహుబలి: ది ఎపిక్ విడుదల

## బాహుబలి-3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ

తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ, అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు. రాజమౌళి వెల్లడించిన ప్రకారం, బాహుబలి ఎపిక్ వెర్షన్ ఇంటర్వెల్‌లో 3డి యానిమేషన్ టీజర్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ టీజర్ ద్వారా బాహుబలి యూనివర్స్ కొనసాగనుందని చెప్పారు. ఈ యానిమేషన్ సీక్వెన్స్ దర్శకుడు ఇషాన్ శుక్లా రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.




# నా నటనకు రిటైర్మెంట్ లేదు

### - మాస్ జాతర హీరో రవితేజ

'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు.

తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు. ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు.

మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.



# మహాకాళిగా కన్నడనటి భూమిశెట్టి

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు.

ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.

ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.









# మార్చి 19న లాక్ చేసిన టాక్సిస్

'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీన్ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం,హిందీ భాషల్లో విడుదల కానుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**